ప్రజాజ్యోతి
కరీంనగర్
రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి
ఆదివారం 5,జులై 2026 | www.prajajyothinews.com | పేజీలు :10

### కోర్టు కేసుల సత్వర పరిష్కారానికి

# ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

### - కలెక్టర్ చిత్రా మిశ్రా



**కరీంనగర్ బ్యూరో,జూలై 4( ప్రజాజ్యోతి )**జిల్లాలోని వివిధ శాఖలకు సంబంధించిన హైకోర్టు, జిల్లా కోర్టుల్లో  ఉన్న కేసుల నిర్వహణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, సత్వర పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశించారు.శనివారం కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో గవర్నమెంట్ ప్లీడర్లు,




## సంక్షేమ, అభివృద్ధి

# పనుల్లో వేగం పెంచాలి

రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు  దుద్దిళ్ల శ్రీధర్ బాబు

-అధికారులు బాధ్యత, పారదర్శకతతో పని చేయాలి

-యూరియా బుకింగ్ యాప్ రాష్ట్రానికి ఆదర్శం.. ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించాలి

-జిల్లా అభివృద్ధిపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన మంత్రి శ్రీధర్ బాబు

పెద్దపల్లి, ప్రతినిధి  జూలై -04 ప్రజా జ్యోతి;సంక్షేమ, అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వర్యులు  దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. శనివారం  సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ ప్రోటోకాల్ ఉ ప్రజా సంబంధాల ప్రభుత్వ సలహాదారు హర్కర వేణు గోపాల్ , ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు ,జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష,  రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్  రాజ్ ఠాకూర్ లతో కలిసి పెద్దపెల్లి జిల్లా సమీక్ష సమావేశం నిర్వహించారు. వ్యవసాయ శాఖ, పౌర సరఫరాల శాఖ, ఇరిగేషన్ , పంచాయతీరాజ్,పట్టణాభివృద్ధి,  ఇందిరమ్మ ఇండ్లు, వైద్య శాఖ, విద్యా శాఖ, ఎస్సి, తీసి, మైనారిటీ సంక్షేమ శాఖ, పరిశ్రమల, రెవెన్యూ శాఖ, వి.బి.జి రామ్ జి, త్రాగునీటి సరఫరా,  విద్యుత్ సరఫరా , అటవీ శాఖ పరిధిలో చేపట్టిన వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పురోగతి పై అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, ప్రస్తుత ప్రభుత్వానికి ఇంకా రెండున్నర సంవత్సరాలకు పైగా పదవీకాలం ఉందని, ఈ కాలంలో ప్రతి అధికారి మరింత బాధ్యత, పారదర్శకత, జవాబుదారీతనంతో పనిచేసి

వివరాలు8లో..



## రూ.2.62 కోట్ల సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

పెద్దపల్లి ప్రతినిధి, జూలై 4 ప్రజాజ్యోతి;పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్ఆర్ గార్డెన్స్‌లో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు నియోజకవర్గానికి చెందిన **578** మంది లబ్ధిదారులకు రూ.**2.62** కోట్ల విలువైన సీఎం సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను పంపిణీ చేశారు. అలాగే **101** మంది లబ్ధిదారులకు రూ.**1.01** కోట్ల విలువైన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు.

## సెయింట్ జార్జ్-సీబీఎస్ఈ విద్యార్థులకు ఎన్‌సీసీ ‘ఏ’ సర్టిఫికెట్ల ప్రదానం



కొత్తపల్లి,జూలై 4( ప్రజాజ్యోతి ) కరీంనగర్‌లోని సెయింట్ జార్జ్ పాఠశాల లో ప్రస్తుతం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఎన్‌సీసీ ‘ఏ’ సర్టిఫికెట్ పరీక్షలో విజయవంతంగా ఉత్తీర్ణులై సర్టిఫికెట్లు అందుకున్నారు.ఈ విద్యార్థులు

## రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేశారు

### - కేంద్ర మంత్రి బండి సంజయ్



మేడిపల్లి/భీమారం,జూలై  4: ప్రజా జ్యోతి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ శనివారం మేడిపల్లి, భీమారం మండలాల పర్యటనలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చేశారు. గత రెండు ప్రభుత్వాల పాలనలో తెలంగాణ రాష్ట్రం తీవ్ర అప్పుల ఊబిలోకి వెళ్లిందని, ఇదే పరిస్థితి కొనసాగితే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ మరింత సంక్షోభంలో పడే ప్రమాదం ఉందని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయంగా కింది స్థాయి నుంచి ఎదిగిన నాయకుడని పేర్కొంటూ, రాజకీయ విమర్శలు సహజమే అయినప్పటికీ

# సెయింట్ జార్జ్-సీబీఎస్ఈ విద్యార్థులకు ఎన్‌సీసీ 'ఏ' సర్టిఫికెట్ల ప్రదానం



**కొత్తపల్లి,జూలై 4( ప్రజాజ్యోతి )** కరీంనగర్‌లోని సెయింట్ జార్జ్ పాఠశాల లో ప్రస్తుతం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఎన్‌సీసీ 'ఏ' సర్టిఫికెట్ పరీక్షల్లో విజయవంతంగా ఉత్తీర్ణులై సర్టిఫికెట్లు అందుకున్నారు. ఈ విద్యార్థులు 2024 సంవత్సరంలో ఎన్‌సీసీ 'ఏ' సర్టిఫికెట్ కోర్సులో చేరి, 2024-25 మరియు 2025-26 విద్యా సంవత్సరాల్లో 8వ, 9వ తరగతులలో రెండేళ్ల పాటు క్రమశిక్షణతో శిక్షణ పొందారు. అనంతరం ఈ ఏడాది ఏప్రిల్‌లో నిర్వహించిన ఎన్‌సీసీ 'ఏ' సర్టిఫికెట్ పరీక్షలో ప్రతిభ కనబరిచి ఉత్తీర్ణులయ్యారు. ఈ సందర్భంగా శనివారం నిర్వహించిన సర్టిఫికెట్ ప్రదానోత్సవ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ డా. పి. ఫాతిమా రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు ఎన్‌సీసీ 'ఏ' సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, విద్యార్థుల్లో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, దేశభక్తి భావనలను పెంపొందించడంలో ఎన్‌సీసీ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. అలాగే, విద్యార్థులకు రెండేళ్ల పాటు శిక్షణ అందించి విజయవంతంగా సర్టిఫికెట్ సాధించేలా మార్గనిర్దేశం చేసిన ఎన్‌సీసీ కేర్‌టేకర్లు దివ్య, రాజులను ప్రత్యేకంగా అభినందించి, వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని సర్టిఫికెట్ పొందిన విద్యార్థులను అభినందించారు

# బండి రంజిత్ కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజాప్రతినిధుల చేయూత

**వీణవంక, జులై 4 ( ప్రజాజ్యోతి )** మండలం లోని వల్బపూర్ గ్రామం లో ఇటీవల మృతి చెందిన బండి రంజిత్ కుటుంబానికి అండగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజాప్రతినిధులు ముందుకు వచ్చారు. రంజిత్ భార్య, ఆరేళ్ల కుమారుడు, ఐదేళ్ల కుమార్తెతో కూడిన కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ వీణవంక మండల అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్ రెడ్డి రూ.5,000 ఆర్థిక సాయం అందించగా, గ్రామ సర్పంచ్ అందే శ్రీమతి కుమార్ మరియు ఉప సర్పంచ్ నామాని విజేందర్ సంయుక్తంగా మరో రూ.5,000 అందజేశారు. మొత్తం రూ.10,000 ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందించి, భవిష్యత్తులో కూడా తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కాల్వల సదాశివరెడ్డి, వీణవంక మండల సోషల్ మీడియా కన్వీనర్ బావు రాకేష్, వార్డు సభ్యుడు న్యాల రాజు, శివాలయ కమిటీ చైర్మన్ పల్లెబోయిన రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.



# దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో ఉద్యమిస్తాం

## -సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి



**కరీంనగర్ కలెక్టరేట్, జులై 4( ప్రజాజ్యోతి )**భూమికోసం,భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం నాడు సాగించిన వీరోచిత, చారిత్రాత్మక తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో జిల్లాలో ప్రజా సమస్యలపై ఉద్యమిస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి అన్నారు. శనివారం రోజున పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో దొడ్డి కొమరయ్య 80వ వర్ధంతి సిపిఎం జిల్లా కార్యాలయం ముకుందలాల్ మిశ్రాభవన్లో దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వాసుదేవ రెడ్డి మాట్లాడుతూయుక్త వయసులోనేతన నెత్తురుతో నేల తల్లి రక్త తిలకం దిద్ది పోరు శంఖం ఊదిన ధీరుడు దొడ్డి కొమరయ్య అన్నారు. ఆనాడు కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ప్రదర్శనలో భాగంగా కడివెండి గ్రామంలో ముందు వరుసలో ఉన్న దొడ్డి కొమరయ్యను విసునూరు దేశ్ముఖ్ రామచంద్రారెడ్డి గూండాలు గడి పైనుండి జరిపిన కాల్పుల్లో నేలకొరిగాడన్నారు. ఆయన బలిదానం తెలంగాణ ప్రజల్లో ఆగ్రహ జ్వాలలు రగిలించిందని రైతాంగ సాయుధ పోరాటానికి నాంది పలికిందన్నారు. రాష్ట్ర సర్కార్ మిగులు భూములు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. కోనేరు రంగారావు కమిషన్ నివేదికను పాలకులు అటకెక్కించారని విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యం అంటే పేదల ఇండ్లను కూల్చడమేనా అని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం దేశభక్తి పేరుతో దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతుందన్నారు. అన్నదమ్ముల వలె కలిసి జీవిస్తున్న మతాల మధ్య చిచ్చు పెడుతూ రాజకీయ పబ్బం గడుపుకుంటుందన్నారు. ఆనాడు కేవలం భూమి కోసమే పోరాటం జరగలేదని, సామాజిక న్యాయం కోసం, సమానత్వం కోసం, కుల నిర్మూలన, కుల వర్ణ వివక్షల వ్యతిరేకంగా అసమానతలు లేని సమాజం కోసం ఉద్యమించారన్నారుదొడ్డి కొమురయ్య ఆశయ స్ఫూర్తితో జిల్లాలో పేద, బడుగు, బలహీన వర్గాల పక్షాన రాజీ లేని పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఉప్పునుటి శ్రీనివాస్, ఎడ్ల రమేష్, డి నరేష్ పటేల్, నాయకులు రాయికంటి శ్రీనివాస్, పుల్లల మల్లయ్య, గజ్జల శ్రీకాంత్, కే అరవింద్, శివ, లక్ష్మి, మానస, ఆకాష్, సందేశ్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.2.62 కోట్ల సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

**పెద్దపల్లి ప్రతినిధి, జూలై 4 ప్రజాజ్యోతి;**పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్ఆర్ గార్డెన్స్‌లో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు నియోజకవర్గానికి చెందిన 578 మంది లబ్ధిదారులకు రూ. 2.62 కోట్ల విలువైన సీఎం సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను పంపిణీ చేశారు. అలాగే 101 మంది లబ్ధిదారులకు రూ. 1.01 కోట్ల విలువైన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు సీఎం సహాయనిధి, ఎల్‌వోసీ ద్వారా ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ వంటి సంక్షేమ పథకాలు పేద కుటుంబాలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని చెప్పారు. పెద్దపల్లి జిల్లా విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో రాష్ట్రంలో ముందంజలో ఉందని పేర్కొన్న ఆయన, రైతులు వరితో పాటు ఆయిల్‌పామ్ వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని సూచించారు. జిల్లాలో యూరియా నిల్వలు సమృద్ధిగా



ఉన్నాయని, రైతులు శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులు పాటించాలని కోరారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# గంభీరావుపేట: విద్యుత్ షాక్‌తో పాడి గేదె మృతి



**గంభీరావుపేట జూలై 4 ( ప్రజా జ్యోతి);** విద్యుత్ షాక్ తో పాడి గేదె మృతి చెందిన ఘటన గంభీరావుపేట మండల కేంద్రంలో శనివారం చోటుచేసుకుంది. గంభీరావుపేటకు కేంద్రానికి చెందిన వీర వేణి నరసయ్య నర్మల రోడ్డుకు వెళ్లే గంగమ్మ ఆలయ సమీపంలో మేత కోసం తన పాడి గేదని కట్టేశాడు. తెగిపడిన విద్యుత్ తీగలు తగిలి కరెంట్ షాక్ గురై పాడి గేదె మృతి చెందింది. దాని విలువ సుమారు రూ.50, వేల రూపాయలు ఉంటుందని, ప్రభుత్వం స్పందించి వెంటనే పాడి రైతుకు నష్టపరిహారం చెల్లించి రైతును ఆదుకోవాలని కోరారు. విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం వల్లనే తన బర్రె చనిపోయిందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ అధికారులకు గత 15 రోజుల నుండి సమాచారం ఇచ్చిన ఇప్పటివరకు పట్టించుకోలేదని అక్కడి రైతులు అన్నారు. ఇప్పటికైనా స్పందించి అట్టి వైర్లను సరిచేయాలని కోరారు.

# మధ్యాహ్న భోజన పథకానికి వంట పాత్రలు అందజేత



**ఇల్లంతకుంట జూలై 4(ప్రజజ్యోతి)**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని కందికట్కూర్ ప్రభుత్వ పాఠశాలకు మధ్యన బోజన పతకానికి అవసరమైన వంట పాత్రలను శనివారం రోజు ఇల్లంతకుంట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చింతలపెల్లి వేణురావు అందజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ఉపసర్పంచ్ అజయ్ వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# వేములవాడ పట్టణ కురుమ సంఘము ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి



**వేములవాడ,జులై,04:ప్రజాజ్యోతి.**వేములవాడ పట్టణంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ తొలి అమ రుడు దొడ్డి కొమరయ్య వర్ధంతి కార్యక్రమాన్ని పట్టణకురు సంఘం ఆధ్వర్యం లో వర్ధంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమన్ని ఉద్దేశించి జిల్లా కురు మ సంఘంఉపాధ్యక్షులు జక్కుల. తిరుపతి మాట్లాడుతూ తెలంగాణ సా యుధ తొలిఅమరుడు దొడ్డి.కొమురయ్య నేటి తెలంగాణసమాజానికి స్ఫూ ర్తిదాయకులు వారి పోరాట పటిమ దు న్నేవాడిదే భూమినినాదముతోరైతంగా పోరాటంలో ప్రాణత్యాగం చేసిన దొడ్డి కొమురయ్య నివాళులర్పించడం జరి గింది. ఆయన పుట్టిన కులంలో పుట్ట డం గొప్పవరంగా భావిస్తూ వారు తెలం గాణ సమాజా నికి స్ఫూర్తిదాయకులు ఒక్క కులానికే కాదు తెలంగాణ ప్రతి ఒక్క పౌరుడు గుర్తించాల్సిన వ్యక్తి అని తెలి యజేస్తూన్నాం ఈ యొక్క కార్యక్రమంలో వేములవాడ పట్టణ కురుమ సంఘంఅధ్యక్షులు గుంటి.కనుయ్య, ఉపాధ్యక్షులు పర్ష.పరశ రాములు జిల్లా కోశాధికారి వోల్లెపు.నాగరాజు,సంఘనాయకులు మ్యకాల.మ ల్లేశం,గాజర్ల.బుగ్గయ్య,గాజర్ల. మల్లేశం, సంబు.సాగర్,తదితరులుపాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో నూతన అంబులెన్స్ ప్రారంభం

**పెద్దపల్లి, ప్రతినిధి జూలై 4 ప్రజాజ్యోతి;**పెద్దపల్లి కలెక్టరేట్ ఆవరణలో నూతన అంబులెన్స్‌ను తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు శనివారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు వేణుగోపాల్, ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో పాటు ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.నూతన అంబులెన్స్ ద్వారా అత్యవసర వైద్య సేవలను మరింత వేగంగా ప్రజలకు అందించేందుకు అవకాశం కలుగుతుందని, జిల్లా ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్య, కొనిజేటి రోశయ్యకు ఘన నివాళి



**పెద్దపల్లి ప్రతినిధి, జూలై 4 ప్రజాజ్యోతి;**పెద్దపల్లి కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం దొడ్డి కొమురయ్య వర్ధంతి, మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ సలహాదారు వేణుగోపాల్, కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్, ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ అరుణశ్రీతో పాటు ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు దొడ్డి కొమురయ్య చేసిన త్యాగాలను, కొనిజేటి రోశయ్య ప్రజాసేవను స్మరించుకుని వారికి ఘనంగా నివాళులర్పించారు.

## మహనీయులకుఘననివాళులు

### – విక్కుర్తిలక్ష్మీనారాయణప్రధానోపాధ్యాయుడు



**వేములవాడ,జులై,04:ప్రజాజ్యోతి.** మన్యంవీరుడుఅల్లూరిసీతారామరాజుజయంతి, భారతజాతీయపతాకరూపశిల్పిపింగళివెంకయ్యవర్ధంతి,భారతదేశగొప్పతనాన్నిప్రపంచానికిచాటినస్వామివివేకానందవర్ధంతి,భూమికోసం,భుక్తికోసం,వెట్టిచాకిరివిముక్తికోసంవీరోచితంగాపోరాడినతెలంగాణరైతాంగసాయుధపోరాటయోధులుదొడ్డికొమురయ్యవర్ధంతిసందర్భంగాప్రాథమికపాఠశాలన్యూఅర్బన్,కాలనీవేములవాడలోమహనీయులచిత్రపటాలకుపూలమాలలువేసిఘననివాళులుఅర్పించడంజరిగింది.ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులుదుర్శేటి.లక్ష్మీనారాయణ,దాసరి.సుజాత,అం గన్వాడి ఉపాధ్యాయురాలులిక్కిడి.మంజుల,పులి.శారదవిద్యార్థులుపాల్గొన్నారు.

## గుర్తుతెలియని వ్యక్తి మృతి



**కరీంనగర్ క్రైం,జులై 04,ప్రజాజ్యోతి:**నగరంలోని అంబేద్కర్ స్టేడియం ఎదురుగా ఉన్న రెడ్డి లిక్కర్ మార్ట్ ఆవరణ లో శనివారం ఉదయం గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందిన ఘటన చోటుచేసుకుంది.ఉదయం సుమారు 7 గంటల సమయంలో ఓ వ్యక్తి అపస్మారక స్థితిలో పడి ఉండడాన్ని గమ నించిన ముదరి గణేష్ డయల్-100కు సమాచారం అందించారు. వెంటనే ఘటనాస్థలికి చేరుకున్న బ్లూ కోల్ట్ పోలీసులు ఆ వ్యక్తిని చికిత్స కోసం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.అనంతరం మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో భద్రపరిచారు.మృతుడి వయస్సు సుమారు 50 నుంచి 55 సంవత్సరాల మధ్య ఉంటుందని పోలీసులు తెలిపారు.ఆయన ఎత్తు సుమారు 5 అడుగుల 7 అంగుళాలు, చామనచాయ రంగుతో ఉండగా,బూడిద రంగు జీన్స్ ప్యాంటు, నల్ల రంగు చొక్కా ధరించి ఉన్నట్లు పేర్కొన్నారు.ప్రస్తుతం మృతదేహం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో భద్రపరిచినట్లు పోలీసులు తెలిపారు.ఈ వ్యక్తి వివరాలు ఎవరికైనా తెలిసి ఉంటే వెంటనే కరీంనగర్ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని లేదా 8712670761, 8712574721 నంబర్లకు సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# గ్రామపంచాయతీకి ఆ మిల్లుపై ప్రత్యేక మమకారమా..?

**-3.64 ఎకరాల మిల్లుకు నామమాత్రపు పన్ను..!**

**-లక్షన్నర ఆదాయానికి గండి..?**

**-ఏళ్లుగా రీ--అసెస్‌మెంట్ లేకుండా పాత పన్నులే..!**

**- కార్యదర్శి నిర్లక్ష్యంపై ఆరోపణలు**






**పెద్దపల్లి ప్రతినిధి, జూలై 4 ప్రజాజ్యోతి:**ఆ మిల్లు పై ఓ గ్రామపంచాయతీ ప్రేమ వలకబోస్తుంది. నిబంధనల ప్రకారం వసూలు చేయాల్సిన పన్నుల విషయంలో బాధ్యతతో వ్యవహరించాల్సిన పంచాయతీ కార్యదర్శి మిల్లు యజమానికి వత్తాసు పలుకుతున్నాడనే ఆరోపణలు వినవస్తున్నాయి.మంథని మండలం సూరయ్యపల్లి గ్రామంలోని శ్రీలక్ష్మి మోడ్రన్ రైస్ మిల్లు విషయంలో గ్రామపంచాయతీ వ్యవహరిస్తున్న తీరు అనుమానాలకు తావిస్తోంది. సుమారు 3.64 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ మిల్లుకు, అందులోని నిర్మాణాల పరిమాణానికి అనుగుణంగా పన్ను విధించాల్సి ఉన్నప్పటికీ, ఏళ్ల తరబడి పాత అసెస్‌మెంట్ ఆధారంగానే నామమాత్రపు పన్ను వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీనివల్ల గ్రామపంచాయతీకి ప్రతి సంవత్సరం లక్ష రూపాయలకు పైగా ఆదాయం కోల్పోతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.సూరయ్యపల్లి గ్రామంలోని ఈ మిల్లు మొత్తం 3.647 ఎకరాల విస్తీర్ణంలో ఉండగా, దాదాపు 2707 చదరపు మీటర్లలో ఏడు షెడ్లు నిర్మించబడ్డాయి. ఇంత భారీ నిర్మాణం ఉన్నప్పటికీ, గత ఏడాది వరకు ఈ మిల్లు నుంచి కేవలం రూ.5 వేల పన్ను మాత్రమే వసూలు చేయడం పలు అనుమానాలకు దారితీసింది. ఫిర్యాదులు వెల్లువెత్తిన తరువాత ఇటీవల దానిని రూ.30 వేలకు పెంచినట్లు అధికారులు చెబుతున్నా, వాస్తవానికి నిర్మాణాల విస్తీర్ణం ప్రకారం రూ.1.50 లక్షలకు పైగా పన్ను విధించాల్సి ఉంటుందని అధికార వర్గాలే అంగీకరిస్తున్నాయి.

స్థానికుల కథనం ప్రకారం, పంచాయతీ కార్యదర్శులు మారినా ఇప్పటివరకు రీ--అసెస్‌మెంట్ చేపట్టలేదు. దీంతో పాత లెక్కల ప్రకారమే పన్నులు కొనసాగుతూ గ్రామపంచాయతీకి భారీ ఆదాయ నష్టం వాటిల్లుతోందని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మిల్లు యాజమాన్యానికి అనుకూలంగా వ్యవహరిస్తూ పంచాయతీ ప్రయోజనాలను విస్మరిస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.ఈ అంశంపై పలుమార్లు జిల్లా కలెక్టర్‌తో పాటు సంబంధిత ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఇప్పటివరకు స్పష్టమైన చర్యలు కనిపించకపోవడం స్థానికులను అసంతృప్తికి గురిచేస్తోంది. గ్రామపంచాయతీ ఆదాయాన్ని కాపాడాల్సిన అధికారులే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ప్రజాధనం రక్షణ ఎలా జరుగుతుందనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.ప్రస్తుతం అయినా మిల్లు పూర్తి స్థాయి కొలతలు తీసి, రీ--అసెస్‌మెంట్ నిర్వహించి, వాస్తవ నిర్మాణాలకు అనుగుణంగా పన్ను నిర్ణయించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. విధుల్లో అలసత్వం ప్రదర్శించిన అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కూడా కోరుతున్నారు.

**విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం**

**డీఎల్‌పీవో కొమురయ్య**



ఈ వ్యవహారంపై ప్రజా జ్యోతి ప్రతినిధి, డివిజనల్ పంచాయతీ అధికారి (డీఎల్‌పీవో) కొమురయ్యను వివరణ కోరగా ఆయన స్పందిస్తూ, సూరయ్యపల్లి శ్రీలక్ష్మి రైస్ మిల్లుకు సంబంధించిన ఫిర్యాదులు తమ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. మిల్లుపై రీ--అసెస్‌మెంట్ చేపట్టాలని సంబంధిత పంచాయతీ కార్యదర్శికి గతంలో ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఇప్పటికే రీ అసెస్మెంట్ పూర్తి అయిన సంబంధిత డాక్యుమెంట్లను పంపించలేదని ఆయన పేర్కొన్నారు. మిల్లు విస్తీర్ణం, నిర్మాణాలను బట్టి రూ.1.50 లక్షలకు పైగా పన్ను విధించే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకోవడంతో పాటు, నిబంధనలకు అనుగుణంగా పన్ను విధించేలా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

# తెలంగాణ శ్యామ్ పై కేసు నమోదు చేయండి



### – ఎల్ ఎం డి పోలీసులకు ఫిర్యాదు చేసిన సర్పంచ్ సొల్లు అజయ్ వర్మ

**తిమ్మాపూర్, జులై 4 ( ప్రజాజ్యోతి )** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలతో పగిడిపల్లి శ్యామ్ అలియాస్ తెలంగాణ శ్యామ్ పై కేసు నమోదు చేయాలని అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు గన్నేరువరం మండలం కొండాపూర్ సర్పంచ్ శనివారం ఎల్‌ఎండీ పోలీస్ స్టేషన్‌లో ఎస్ ఐ అన్వర్ కు ఫిర్యాదు చేసారు.జూన్ 20న కొత్తపల్లి గ్రామంలో ఎల్లమ్మ బోనాల సందర్భంగా రెండు కులాల మధ్య చిన్నపాటి వివాదం జరిగింది.ఈ వివాదానికి ఎటువంటి సంబంధం లేని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అలాగే స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పై పగిడిపల్లి శ్యామ్ అలియాస్ తెలంగాణ శ్యామ్ బాధ్యతారహితంగా, రెచ్చగొట్టేలా మాట్లాడారని అజయ్ వర్మ ఫిర్యాదులో పేర్కొన్నారు.జూలై 2వ తేదీన ఒక యూట్యూబ్ జి 8 అనే న్యూస్ ఛానల్ లో మాట్లాడుతూ కేంద్రమంత్రి గానీ ఎమ్మెల్యే గానీ కొత్తపల్లి గ్రామానికి వస్తే చెప్పులతో కొట్టండి అంటూ స్థానిక ప్రజలను రెచ్చగొట్టి ,వారిలోపల కోపాన్ని ప్రేరేపించేలా వ్యాఖ్యానించారని ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ రకమైన వ్యాఖ్యలు గ్రామంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించడమే కాకుండా, ప్రజాస్వామ్య విలువలను, ప్రజా ప్రతినిధులను అవమానించేలా ఉన్నాయని ఫిర్యాదుదారుడు సొల్లు అజయ్ వర్మ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ఆధారాలను సిడి పోలీసులకు సమర్పించారు. ఈ విషయాన్ని పరిశీలించి, తెలంగాణ శ్యామ్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సర్పంచ్ అజయ్ వర్మ కోరారు.ఆయన వెంట బిజెపి జిల్లా నాయకులు బొంతల కళ్యాణ్ చంద్ర,గాజే రమేష్,మండల అధ్యక్షులు చింతం శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి, జిల్లా ఈసీ మెంబర్ బూట్ల శ్రీనివాస్, బీజేవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్ లు ఉన్నారు.

# నిరుపేదల సొంతింటి కలలను నిజం చేస్తాం

## – అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తాం.

## –ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**గంగాధర జూలై 04: (ప్రజా జ్యోతి):** చొప్పదండి నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడానికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. శనివారం గంగాధర మండలం నారాయణపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారురాలు చింతల తాడేపు లక్ష్మీనర్సమ్మ గృహప్రవేశం కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఒంటరి మహిళనైన తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఆదుకున్న ఎమ్మెల్యే సత్యనికి నర్సమ్మ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యం మాట్లాడుతూ..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో చొప్పదండి నియోజకవర్గం లో ఇప్పటివరకు అర్హులైన లబ్ధిదారులకు 3500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశామన్నారు. మరో 2000 ఇండ్లు మంజూరు కు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. రానున్న రోజుల్లో మరింత మందికి ఇందిరమ్మ ఇండ్లను అందజేయడానికి కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. చొప్పదండి నియోజకవర్గం లో నిరుపేదల సొంటింటి కలను నిజం చేస్తామన్నారు. గత బిఆర్ఎస్ పాలనలో నిరుపేదల కోసం ఒక్కటంటే ఒక్కటి కూడా కట్టించలేదని గుర్తు చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో నాటి కెసిఆర్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఇండ్లు రాని నిరుపేదలు ఆందోళన చెందవద్దని, రానున్న రోజుల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంత్రి మహేందర్, సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిరుమల్ రావు, సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షుడు ముద్దం నగేష్, నారాయణపూర్ సర్పంచ్ ధీకొండ బాబాలక్ష్మి – మధు, చిందం ఆంజనేయులు, బీర్ల ఆనంద్, బాసవేని శ్రీనివాస్, రేండ్ల శ్రీనివాస్, వేముల భాస్కర్, పడాల రాజన్న, మాజీ జెడ్పిటిసి గునుకొండ బాబు, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి బైరిశెట్టి సంపత్, కాంగ్రెస్ నాయకులు గుజ్జుల బాపురెడ్డి, కంకణాల రాజగోపాల్ రెడ్డి, సాగి అజయ్ రావు, అట్ల శేఖర్ రెడ్డి,రేండ్ల రాజిరెడ్డి, గంగినేని నవీన్, గడ్డం జానీ దాతు అంజి, గడ్డం అంజయ్య, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# పారదర్శకంగా ప్రజా పంపిణీ వ్యవస్థ

## – రేషన్ షాపుల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి



**తిమ్మాపూర్, జులై 4 ( ప్రజాజ్యోతి )**ప్రజలకు నిత్యవసర వస్తువుల పంపిణీలో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా పారదర్శంగా పనిచేసేలా ప్రజాపంపిణీ వ్యవస్థలో సంస్కరణలు చేపట్టామని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శనివారం మానకొండూర్ మండలం మానకొండూర్, అన్నారం, పచ్చునూరు గ్రామాల్లో చౌకధరల దుకాణాలను ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన నిత్యావసర సరుకులను ప్రభుత్వ నిర్ణయించిన ధరలకు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రతి అర్హులైన లబ్ధిదారునికి రేషన్ సరుకులు అందించడమే కాకుండా సరకుల పంపిణీలో ఎలాంటి అవకతవకలు లేకుండా ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకున్నదన్నారు. నూతనంగా ఏర్పాటు చేసిన చౌక ధరల దుకాణాల ద్వారా గ్రామీణ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందుతాయని చెప్పారు.రేషన్ దుకాణాల నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలని సంబంధిత డీలర్లకు సూచించారు. ప్రజలకు నిర్ణీత సమయంలో నాణ్యమైన బియ్యం, ఇతర నిత్యావసర వస్తువులు అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. ప్రజలకు ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మానకొండూర్ మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు, ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షులు తాళ్లపల్లి నరేష్, బందెల మహేందర్ చందన,కొంపెల్లి శాంతికుమార్ కవిత,శ్రీగీత తన్వి బి.మల్లయ్యగౌడ్, పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, బొట్ల స్వరూప–కిషన్,రామిడి తిరుమల్ రెడ్డి, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, రొంటాల శ్రీనివాస్ రెడ్డి, కనకం అశోక్, ఇర్ఫాన్, కోంద్ర సురేష్, కొత్తకొండ శంకర్, కోంద్ర సంపత్, బుర్ర శ్రీధర్ గౌడ్, ఎడ్ల శ్రీధర్, తమిశెట్టి రాజేష్, బందెల లక్ష్మి,బందెల రమేష్ శ్రీవాణి, మంగూరపు ఎల్లం మహేశ్వారి,తదితరులు పాల్గొన్నారు.

# వ్యాపారులు .ప్లాస్టిక్ వాడితే పదివేల జరిమానా. సర్పంచ్ .బంగారి రమేష్

**ంకాల్వ శ్రీరాంపూర్ జూలై 4 (ప్రజా జ్యోతి)** కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో గల .వ్యాపారులు ప్లాస్టిక్. వాడితే పదివేల రూపాయల జరిమానా విధించనున్నట్లు. సర్పంచ్ బంగారి రమేష్ తెలిపారు. కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో గల. వ్యాపారులతో గ్రామపంచాయతీ కార్యాలయంలో .శనివారం రోజున పాలకవర్గంతో కలిసి.సమావేశాన్ని నిర్వహించాం ఏ.గ్రామసభ తీర్మానం మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.హోటళ్లలో చికెన్ మటన్ సెంటర్లలో .వర్షాకాలం కాబట్టి ఈగలు దోమలు విజృంభించి ప్రజలు రోగాల బారిన పడే ప్రమాదం ఉందని తిను బండా రాలపై ఈగలు దోమలు ఆలకుండా ప రదలు కప్పాలని సూచించారు .ఈ నిబంధనలను ఉల్లంఘించకుండా. ప్రజల ఆరోగ్య రీత్యా .అందరూ సహకరించాలని .ఆయన కోరారు .ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోలి సుధాకర్. వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టులకు రైల్వే రాయితీ పాసులు పునరుద్ధరించాలి

## –కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్‌కు టీఎస్‌జేయూ వినతి



**కరీంనగర్ టౌన్ జూలై 4 (ప్రజా జ్యోతి )**జర్నలిస్టులకు గతంలో అమలులో ఉన్న రైల్వే రాయితీ పాసుల సౌకర్యాన్ని పునరుద్ధరించి, దేశవ్యాప్తంగా అర్హులైన పాత్రికేయులకు అందుబాటులోకి తీసుకురావాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీఎస్‌జేయూ) ప్రతినిధులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి ను కోరారు.ఈ మేరకు టీఎస్‌జేయూ రాష్ట్ర కార్యదర్శి అనిల్ కుమార్ నేతృత్వంలోనికరీంనగర్ జిల్లా అధ్యక్షుడు వేల్పుల శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి సూదుల వెంకటరమణ ప్రతినిధి బృందం కేంద్ర మంత్రిని కలిసి వినతిపత్రం అందజేసింది. ప్రజాస్వామ్యంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నందున వార్తల సేకరణ, ప్రజా సమస్యల పరిశీలన, అధికారిక కార్యక్రమాల కవరేజీ కోసం తరచూ ప్రయాణాలు చేయాల్సి వస్తోందని వివరించారు. ఈ నేపథ్యంలో జర్నలిస్టులకు రైల్వే రాయితీ పాసులు మళ్లీ అమలు చేస్తే ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో టీఎస్‌జేయూ , ఉపాధ్యక్షుడు పడకంటి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి గాండ్ల శేఖర్, నాయకుడు సుద్దాల భాస్కర్, ఈసీ సభ్యుడు చింతం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల6వతేదిరోజున,వేములవాడగురుకులబాలికల కళాశాలలోమిగిలినసీట్లభర్తీకి స్పాట్ కౌన్సెలింగ్

### పి.జ్యోతి,కళాశాల ప్రిన్సిపాల్



**వేములవాడ, జులై, 04 :ప్రజాజ్యోతి.**వేములవాడ సాంఘిక సంక్షేమబాలికల గురుకులజూనియర్,కళాశాలలో2026--27 విద్యాసంవత్సరానికి ఆర్జేసీ సీ ఈటీ ప్రవేశాల్లో మిగిలిపోయిన సీట్ల భర్తీకి ఈ నెల 6నజిల్లాస్థాయిలో స్పాట్,కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు కళాశాలప్రిన్సిపాల్,పీ. జ్యోతి ఒకప్రకటనలో తెలిపారు.ఇప్ప టికేదరఖాస్తుచేసుకునిసీటుపొందని విద్యార్థినులు, ఇప్పటివరకు దరఖా స్తు చేయని అర్హులైన విద్యార్థినులు సిరి సిల్ల బద్దెనపల్లి బాలికలజూనియర్ కళాశాలనందుజరి గేస్పాట్,కౌన్సెలింగ్‌లో పాల్గొనవచ్చని ఆమె పేర్కొన్నారు. కౌన్సెలింగ్‌కు హాజరయ్యేవి ద్యార్థినుల ఒరిజినల్,విద్యార్హతలస ర్టిఫికెట్లు ,ఆధార్కార్డు,కుల,ఆదాయ ధ్రువీకరణప త్రాలు,పాస్‌పోర్ట్ సైజు ఫొటోలు తదితర అవ సరమైన పత్రాలతో హాజరు కావాలని సూచించారు. అర్హులైన విద్యార్థినులు ఈఅవకాశాన్నిసద్విని యోగంచేసుకోవాలనిప్రిన్సిపాల్ జ్యోతి కోరారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి



**కరీంనగర్ క్రైం,జులై 04,ప్రజాజ్యోతి:**కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమా దంలో తీవ్రంగా గాయపడిన ఓ వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..గత నెల 21న రజ్వీ చమన్ సమీపంలో మునావర్ హుస్సేన్ (59), మక్బూల్ హుస్సేన్ (60) రోడ్డు దాటుతుండగా కరీం పాషా తన మోటార్‌సైకిల్‌ను అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతూ వచ్చి వారిని ఢీకొట్టాడు.ఈ ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి.గాయపడిన మునావర్ హుస్సేన్‌ను కరీంనగర్‌లోని ఓ ప్రయివేటు ఆసుపత్రికి,మక్బూల్ హుస్సేన్‌ను మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించారు.అయితే చికిత్స పొందుతున్న మునావర్ హుస్సేన్ శనివారం ఉదయం తలకు తగిలిన తీవ్ర గాయాల కారణంగా మృతి చెందాడు.దీంతో మృతుడి కుమారుడు కబీర్ హుస్సేన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇప్పటికే నమోదైన కేసులో తగిన చట్టపరమైన సెక్షన్లు చేర్చి ఆల్టరేషన్ మెమో జారీ చేశారు.పోలీసులు మృతదేహానికి పంచనామా నిర్వహించి పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు.ప్రమాదానికి కారణమైన నిందితుడు కరీం పాషాను అరెస్టు చేసి న్యాయస్థానం ఎదుట హాజరుపరిచినట్లు కరీంనగర్ రూరల్ ఇన్‌స్పెక్టర్ ఎ. నిరంజన్ రెడ్డి తెలిపారు.

# కొలువుదీరిన కొత్త పాలకవర్గాలు



**తిమ్మాపూర్, జులై 4 ( ప్రజాజ్యోతి ) :-** మానకొండూర్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలకు నియామకమైన కొత్త పాలవర్గాలు శనివారం కొలువుదీరాయి. తిమ్మాపూర్ మండలంలోని పోరండ్ల, నుస్తులాపూర్, శంకరపట్నం మండలం తాడికల్, మెట్ పల్లి, గద్దపాక సింగిల్ విండోలకు చైర్మన్లు, డైరెక్టర్లను ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు కొత్త పాలకవర్గాలు కొలువుదీరాయి.పోరండ్లలోపోరండ్ల సొసైటీ చైర్మన్ గా గోపు మల్లారెడ్డి, డైరెక్టర్లుగా జాల లక్ష్మి, ఐతం వెంకటయ్య, పెండ్యాల కొండల్ రెడ్డి, పైడిపల్లి స్వామి, మాదన అంజయ్య, బొజ్జ పరుషరాములు, యాళ్ల రమ, బి.ఎల్లయ్య, సింగిరెడ్డి నర్సింహారెడ్డి, సుధగోని ఆంజనేయులు, జెజెల కనుకమ్మ, పారునంది దుర్గయ్యలు ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, మాజీ ఎంపీపీ శ్రీగిరి రంగారావు, పార్టీ నాయకులు చింతల లక్ష్మారెడ్డి, చింతల తిరుపతి రెడ్డి,తుమ్మనపల్లి శ్రీనివాసరావు, మామిడి అనిల్ కుమార్, కంది అశోక్ రెడ్డి, సిరిగినేని కొండల్ రావు తదితరులు పాల్గొన్నారు.నుస్తులాపూర్ లోనుస్తులాపూర్ సింగిల్ విండో కొత్త కార్యవర్గం కొలువుదీరింది. చైర్మన్ గా మోరపల్లి రమణారెడ్డి, డైరెక్టర్లుగా జక్కుల కేశవులు,పాకాల మంజుల, కాసర్ల సంపత్, గుంటి వేణు, పోల్సాని సత్యనారాయణరావు, కెంసారపు రాజయ్య, పొన్నాల చిరంజీవి, కొమ్మెర మల్లారెడ్డి, ఇనుకొండ వీరచంద్రారెడ్డి, నరహరి సుధాకర్ రెడ్డి, తమ్మనవేణి రాములు యాదవ్, ఉప్పులేటి శాంతమ్మలు ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షు బండారి రమేశ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, మాజీ ఎంపీపీలు కుంట రాజేందర్ రెడ్డి, శ్రీగిరి రంగారావు, పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, మామిడి అనిల్ కుమార్, బుధారపు శ్రీనివాస్,సిరిగినేని కొండల్ రావు,కొత్త తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వెదురుగట్టు నుండి ఫకీర్పేట వరకు బీటీ రోడ్డు



**చొప్పదండి, జూలై 4(ప్రజా జ్యోతి):** చొప్పదండి మండలంలోని వెదురుగట్టు గ్రామం నుండి చాకుంట మీదుగా కరీంనగర్ రూరల్ గ్రామం ఫకీర్ పేట వరకు 7 కోట్ల 13 లక్షల రూపాయల నిధులతో చేపట్టనున్న బిటి రోడ్డు నిర్మాణ పనులకు శాసనస భ్యులు మేడిపల్లి సత్యం అనుమతులు మంజూరు చేయించినట్టు మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో గ్రామీణ ప్రాంతాల రోడ్లకు మహర్దశ కలిగిందని పేర్కొన్నారు. నియోజకవర్గంలో ప్రతీ గ్రామానికి రవాణా సౌకర్యం కల్పించాలన్న సంకల్పంతో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఈ రోడ్డు నిర్మాణం వల్ల జిల్లా కేంద్రానికి దూర భారం తగ్గడమే కాకుండా రైతులకు, విద్యార ్థులకు, దినసరి కూలీలకు చాలా ఉపయోగంగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కు మండల ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు.

## బొబ్బల నరసింహారెడ్డికి బిఆర్ఎస్ నేతల నివాళులు



**చొప్పదండి, జూలై 4 (ప్రజా జ్యోతి):** చొప్పదండి మండలం అర్నకొండ గ్రామానికి చెందిన బొబ్బల కోటిరెడ్డి తండ్రి, స్వర్గీయ బొబ్బల నరసింహారెడ్డి దశదిన కర్మ సందర్భంగా వారి నివాసానికి వెళ్లి బిఆర్ఎస్ నాయకులు నివాళులర్పించారు.బీఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ వ్యవస్థాప కులు జోగినిపల్లి సంతోష్ కుమార్, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ స్వర్గీయ నరసింహారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా బొబ్బల కోటిరెడ్డినీ, కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ విషాద సమయంలో ధైర్యంగా ఉండాలని, భగవంతుడు ఆ కుటుంబానికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షిస్తూ వారికి ఓదార్పునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న చొప్పదండి నియోజకవర్గంలోనీ బిఆర్ఎస్ నేతలు వినయ్, బండారి అజయ్, కరభుజ తిరుపతి,అక్కెనపెల్లీ కర్ణాకార్, బత్తిని కమల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ గ్యాంబ్లింగ్ మోజు.. గండం తెచ్చింది!

- అప్పుల ఊబిలో యువకుడు..మహిళపై కిరాతకం
- మహిళ కిడ్నాప్.. బావిలోకి తోసి హత్యాయత్నం
- కిడ్నాప్ మిస్టరీ ఛేదించిన పోలీసులు..నిందితుడు అరెస్ట్






**కరీంనగర్ క్రైం,జులై 04,ప్రజాజ్యోతి:**ఆన్‌లైన్ గ్యాంబ్లింగ్‌లో భారీగా డబ్బులు కోల్పోయి అప్పుల ఊబిలో చిక్కుకున్న ఓ యువకుడు సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో మహిళను కిడ్నాప్ చేసి,ఆమెపై దాడి చేసి బంగారు,వెండి ఆభరణాలు దోచుకుని హత్యాయత్నానికి పాల్పడిన ఘటనను కరీంనగర్ పోలీసులు ఛేదించారు.ఈ కేసులో నిందితుడు గొల్లపల్లి గ్రామానికి చెందిన ధమ్మ దినేష్ రెడ్డి (21), అరెస్ట్ చేసినట్లు పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం శనివారం విలేకరుల సమావేశంలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూలై 1న ఉదయం కరీంనగర్ టవర్ సర్కిల్ సమీపంలోని లేబర్ అడ్డ వద్ద కూలీ పనికి వేచి ఉన్న గంగాధర లక్ష్మి (55) అదృశ్యమవడంతో తొలుత కరీంనగర్–3 టౌన్ పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదైంది.దర్యాప్తులో ఆమెను కిడ్నాప్ చేసి దోపిడీ,హత్యాయత్నానికి పాల్పడినట్లు తేలడంతో కేసును కరీంనగర్–1 టౌన్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేసి విచారణ చేపట్టారు.పోలీసుల కథనం ప్రకారం.. నిందితుడు డిఐయువిన్,జియో లాటరీ వంటి ఆన్‌లైన్ గ్యాంబ్లింగ్, కలర్ ట్రేడింగ్ గేమ్‌లకు బానిసై సుమారు రూ.4 లక్షలు నష్టపోయాడు.అదనంగా లోన్ యాప్‌ల ద్వారా అప్పులు తీసుకుని తీవ్ర ఒత్తిడికి గురవడంతో ఈ నేరానికి పథకం రచించాడు.నేరానికి వారం రోజుల ముందే నగరంలోని పలు ప్రాంతాల్లో రెక్కీ నిర్వహించి, లేబర్ అడ్డ వద్ద ఒంటరిగా ఉన్న బాధితురాలిని లక్ష్యంగా ఎంచుకున్నాడు.ర్యాపిడో బైక్‌ను బుక్ చేసి బాధితురాలిని తిమ్మాపూర్ వైపు తీసుకెళ్లి, అనంతరం నుస్తులాపూర్ శివారులోని పొలాల్లోకి తీసుకెళ్లి దాడి చేశాడు.ఆమె వద్ద ఉన్న రెండు బంగారు పుస్తెలు,ఐదు బంగారు గుండ్లు,ఒక బంగారు చెవిపోగు (మొత్తం ఐదు గ్రాములు), 20 గ్రాముల వెండి మెట్టెలను దోచుకున్నాడు.ఆ తర్వాత తన నేరం బయటపడకుండా ఉండేందుకు బాధితురాలిని వ్యవసాయ బావిలోకి తోసివేశాడు.ఆమె బావిలో ఉన్న తాడును పట్టుకుని ప్రాణాలు నిలబెట్టుకునే ప్రయత్నం చేయగా, నిందితుడు ఆ తాడును కూడా కత్తిరించి అక్కడి నుంచి పరారయ్యాడు. అయితే బాధితురాలికి ఈత రావడంతో మోటార్ పైపులకు కట్టిన మరో తాడును పట్టుకుని రాత్రంతా బావిలోనే గడిపింది.మరుసటి రోజు ఉదయం పొలానికి వచ్చిన రైతులు ఆమె కేకలు విని తాళ్లు,మంచం సహాయంతో బయటకు తీసి ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తరలించారు.కేసును అత్యంత ప్రాధాన్యంగా తీసుకున్న పోలీసులు సీసీ కెమెరా ఫుటేజీలు,సెల్‌ఫోన్ డేటా, సాంకేతిక ఆధారాలు,ఫీల్డ్ ఇన్వెస్టిగేషన్ ఆధారంగా మార్కెట్ సమీపంలోని అమరవీరుల స్థూపం వద్ద నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నేరాన్ని అంగీకరించాడు.నిందితుడి వద్ద నుంచి మొబైల్ ఫోన్,బాధితురాలి మొబైల్, నేరానికి ఉపయోగించిన మోటార్‌సైకిల్,రూ.5 వేల నగదు,20 గ్రాముల వెండి మెట్టెలను స్వాధీనం చేసుకున్నారు.దోచుకున్న బంగారు ఆభరణాలను టవర్ సర్కిల్‌లోని నగల వ్యాపారికి విక్రయించి రూ.30 వేల నగదు పొందినట్లు విచారణలో తేలగా, ఆయా బంగారు ఆభరణాలను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా సీపీ ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు. ఆన్‌లైన్ గ్యాంబ్లింగ్, అక్రమ బెట్టింగ్ యాప్‌లు వ్యక్తులను ఆర్థికంగా, మానసికంగా దెబ్బతీసి తీవ్రమైన నేరాలకు దారి తీసే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.అలాగే కూలీ పనుల కోసం లేబర్ అడ్డాల వద్ద వేచి ఉండే వారు అపరిచితులను నమ్మి ఒంటరిగా వెళ్లవద్దని, వాహనం నంబర్,గమ్యస్థానం వంటి వివరాలను కుటుంబ సభ్యులకు తెలియజేయాలని సూచించారు.ఈ కేసును సాంకేతిక ఆధారాలతో ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేసిన ఏసీపీ వెంకటస్వామి,ఇన్స్పెక్టర్లు కె. రామచందర్ రావు, తిరుమల్‌తో పాటు దర్యాప్తు బృందంలోని పోలీసు సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు.

# విలాసాగర్‌లో డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన కార్యక్రమం

-నేరాల నియంత్రణలో సిసి కెమెరాలు ముఖ్యం
- హుజురాబాద్ ఏసీపీ మాధవి



**జమ్మికుంట, జూలై04 ( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామంలో సీఐ రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో యువతకు డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హుజురాబాద్ ఏసీపీ మాధవి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.యువత మాదకద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండాలని, అక్రమ ఇసుక రవాణా వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ పాల్గొనవద్దని సూచించారు. సమాజంలో డ్రగ్స్ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిస్తూ యువతతో డ్రగ్స్‌కు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని గ్రామస్తులకు ఏసీపీ మాధవి సూచించారు. సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల నేరాల నియంత్రణతో పాటు నేరస్తులను త్వరగా గుర్తించేందుకు, ప్రజల్లో భద్రతాభావం పెంపొందించేందుకు ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు.

# మాజీ ముఖ్యమంత్రి రోశయ్య జయంతి వేడుకలు

- రోశయ్య సేవలు మారువలేనివి
- మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్



**జమ్మికుంట, జూలై04 ( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మరియు కర్ణాటక రాష్ట్రాల మాజీ గవర్నర్ దివంగత కొణిజేటి రోశయ్య జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం జమ్మికుంట మున్సిపాలిటీలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్, అధ్యక్షత వహించగా, మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మన్, కమిషనర్ మాట్లాడుతూ రోశయ్య ప్రజా సేవలను, ఆయన రాజకీయ జీవితాన్ని స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతి సంవత్సరం రోశయ్య జయంతిని అధికారికంగా రాష్ట్ర స్థాయిలో నిర్వహించాలని నిర్ణయించడం అభినందనీయమని పేర్కొన్నారు.ఆర్థిక మంత్రిగా రోశయ్య ప్రవేశపెట్టిన బడ్జెట్లు, ప్రజా సంక్షేమానికి ఆయన చేసిన కృషి, ఉమ్మడి రాష్ట్ర అభివృద్ధికి అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన నిజాయితీ, నిరాడంబరత, పరిపాలనా దక్షత యువతకు ఆదర్శంగా నిలుస్తాయని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి. రాజిరెడ్డి, కౌన్సిలర్లు చందా రాజు, దిడ్డి కోమల, ఒగ్గు రమేష్, గుర్రం కావ్య, లక్ష్మణ్, కొలుగూరి సురేష్, పొనగంటి విష్ణు, యాట్ల సునీత అశోక్, మాచర్ల రాజు, కుతాడి తిరుపతి, మున్సిపల్ అధికారులు జేఏవో రాజశేఖర్ రెడ్డి, ఏఈ వికాస్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ (ఇన్‌చార్జ్) ఇల్లందుల రమేష్, దీపిక, టీపీబీవో, ఎం శ్రీనివాస్ సీనియర్ అసిస్టెంట్ , వార్డు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సకల సౌకర్యాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు

## – విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించడమే ధ్యేయం

## -ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

## -కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి ప్రభుత్వ విప్, శంకుస్థాపన



**చందుర్తి రాజన్న సిరిసిల్ల జూలై -04 (ప్రతినిధి)** సకల సౌకర్యాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు నిర్మిస్తున్నామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు.చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో టీజీఈడబ్ల్యూ ఐడీసీ ఆద్వర్యంలో రూ.200 కోట్ల నిధులతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ (వైఐఐఆర్ఎస్) నిర్మాణానికి శనివారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిలుగా హాజరై శంకుస్థాపన చేశారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ వేములవాడ నియోజకవర్గానికి ఒక మణిహారంగా నిలుస్తుందని తెలిపారు. త్వరలోనే చందుర్తి -మోత్కూరావు పేట రోడ్డుకు భూమి పూజ చేసుకుంటామని పేర్కొన్నారు. రాష్ట్ర విద్యా విధానంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమూల మార్పులు చేస్తున్నారని వివరించారు. పేద పిల్లలకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. డైట్, కాస్మోటిక్ చార్జీలను పెంచారని గుర్తు చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు భోజనం అందజేస్తున్నామని పేర్కొన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ లో 2600 మంది విద్యార్థులు చదువుతారని, భవన నిర్మాణాన్ని 18 నెలల్లో పూర్తి చేస్తారని చెప్పారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి భూమి ఇచ్చిన వారి సహకారం మరువలేనిదని కొనియాడారు. ఐటీఐలను ఏటీసీలుగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. రుద్రంగిలో 10 ఎకరాల్లో రూ.46 కోట్లతో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ నిర్మాణానికి టెండర్లు పూర్తి అయ్యాయని పేర్కొన్నారు. ఆరు కోర్సులు.200 పైగా విద్యార్థులు శిక్షణ పొంది ఉద్యోగాలు సాధించే అవకాశం ఉందని తెలిపారు. మండేపల్లిలో ఇప్పటికే కొనసాగుతుందని వివరించారు.

హైదారాబాద్, డిల్లీ పబ్లిక్ స్కూల్ తరహాలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ లను ఏర్పాటు చేయనున్నామని వెల్లడించారు. ఇటీవల ఆరుట్లలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారని వివరించారు. తెలంగాణ పబ్లిక్ స్కూళ్లలో వసతులు, విద్యా బోధనపై తల్లితండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారని వివరించారు. త్వరలో వేములవాడ నియోజకవర్గంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నామని ప్రకటించారు. భీమారం, మేడిపల్లి, కథలాపూర్ మండలకు సాగు నీరు అందించే ప్రాజెక్ట్ పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. మధ్య మానేరు ముంపు గ్రామాల ప్రజలకు సీఎం రేవంత్రెడ్డి అండగా ఉంటారని పేర్కొన్నారు. జిల్లా గత యాసంగి సీజన్ కంటే ఈ ఏడాది దాదాపు లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ ఎక్కువ చేశామని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. మర్రిపల్లిలో 40 ఎకరాల స్థలంలో రైతు విజ్ఞాన కేంద్రం ఏర్పాటు చేయనున్నామని, దీంతో రైతులకు భూసార పరీక్షలు చేసేందుకు ఉపయోగపడుతుందని, విత్తనాలు ఇతర సేవలు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు.రాజన్న ఆలయాన్ని రూ.150 కోట్లతో అభివృద్ధి చేస్తున్నామని వెల్లడించారు. ఆగమ శాస్త్రం ప్రకారం శృంగేరి పీఠాధిపతుల సూచనలతో అభివృద్ధి విస్తరణ చేస్తున్నామని వెల్లడించారు. అలాగే 40 ఎకరాల్లో అత్యాధునిక గోశాల నిర్మాణం చేయనున్నామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాసర నుంచి భద్రాచలం వరకు అన్ని ఆలయాలను అభివృద్ధి పనులు చేయిస్తున్నారని తెలిపారు. ప్రధాన రోడ్డు విస్తరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. జిల్లాలో నేతన్నలకు కోటి ఇందిరా మహిళా శక్తి చీరల ఆర్డర్ ఇచ్చామని తెలిపారు. రూ. 300 కోట్ల బకాయిల విడుదల చేశామని గుర్తు చేశారు. వేములవాడ మూల వాగుపై బ్రిడ్జి పనులు వేగంగా జరుగుతు న్నాయని తెలిపారు. హైబ్రిడ్ అన్యూటీ మోడల్ (హ్యామ్) కింద వేములవాడ – సిరికొండ మార్గం, ఇతర చోట్ల రోడ్లు మంజూరు అయ్యాయని వెల్లడించారు. మధ్య మానేరు ముంపు గ్రామాల వాసుల సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడానని గుర్తు చేశారు. జిల్లాలో నూతన గోదాముల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని, అధికారులు స్థలాలు గుర్తిస్తున్నారని తెలిపారు. రూ. 1000 కోట్ల నిధులతో జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని వెల్లడించారు. ఈ ప్రాంతంలో చేయిస్తున్న అభివృద్ధి పనులకు ప్రజలు సహకరించాలని, జిల్లా పురోగతిలో భాగస్వామ్యులు కావాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలువు నిచ్చారు.

అన్ని వసతులతో విద్యాలయం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. వేములవాడ నియోజకవర్గంలో అన్ని వసతులతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ విద్యాలయం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇతర దేశాలు, ప్రాంతాల్లో అధ్యయనం చేయించారని పేర్కొన్నారు. మూడపల్లిలో అనువుగా ఉన్న స్థలాన్ని స్కూల్ కోసం కేటాయించామని వెల్లడించారు. వేములవాడకు దగ్గరలో ప్రధాన రహదారి పక్కనే ఉండడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు సౌకర్యంగా ఉంటుందని స్పష్టం చేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, నాన్ టీచింగ్ స్టాఫ్ కు ప్రత్యేక వసతి గదులు, డైనింగ్ హాల్, ల్యాబ్ లు, అత్యాధునిక వసతులు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారని వెల్లడించారు. అన్ని రెసిడెన్షియల్ విద్యాలయాలలో పిల్లలకు నాణ్యమైన భోజనం అందించే కామన్ మెనూ ప్రకారం ప్రకటించారని, ప్రతి వారం చికెన్, మటన్, ఇతర ఆహార పదార్థాలను పక్కాగా అందిస్తున్నారని తెలిపారు. జిల్లాలోని అన్ని రెసిడెన్షియల్ విద్యాలయాల్లో మండల, డివిజన్, జిల్లా స్థాయి అధికారులు తనిఖీ చేసి . భోజనం, వసతులు పరిశీలించి.. వారితో కలిసి భోజనం చేసి నివేదిక ఇస్తున్నారని వెల్లడించారు. జిల్లాలో 61 ప్రీ ప్రైమరీ స్కూల్స్ ప్రారంభం అయ్యాయని తెలిపారు. ప్రతి విద్యార్థి ప్రభుత్వ వసతులు సద్వినియోగం చేసుకోవాలని, ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. మంచి ఉద్యోగాలు, తాము ఎంచుకున్న రంగాల్లో రాణించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు.టీజీఈడబ్ల్యూ ఐడీసీ ఎండీ గణపతి రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు మంజూరు చేయగా, 60 చోట్ల పనులు మొదలు అయ్యాయని తెలిపారు. జిల్లాలో దాదాపు 18 నెలల్లో పనులు పూర్తి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, మున్సిపల్ వైస్ ఛైర్మన్ నరాల శేఖర్, ఆత్మ కమిటీ చైర్మన్ ముకుందరెడ్డి, టీజీఈడబ్ల్యూ ఐడీసీ ఎస్ఈ రవీందర్, ఈఈ అశోక్ కుమార్, వేములవాడ ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి, తహసిల్దార్ భూపతి, ఏఈ శ్రీకాంత్, సర్పంచ్ మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# విద్యా వికాసం పచ్చదనం పారిశుధ్యానికి ప్రాధాన్యం

## – జెడ్పీహెచ్ఎస్ బుగ్గారంలో డీఆర్డీవో పర్యటన



**బుగ్గారం జులై 04(ప్రజాజ్యోతి ):** బుగ్గారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి (డీఆర్డీవో) పర్యటించి ఉపాధి హామీ పథకం నిధులతో చేపడుతున్న కమ్యూనిటీ సోక్‌పిట్ నిర్మాణ పనులను పరిశీలించారు. పనుల నాణ్యతను కాపాడుతూ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. పాఠశాల పరిసరాల్లో పారిశుధ్యాన్ని మెరుగుపర్చేందుకు ఇలాంటి మౌలిక వసతులు ఉపయోగపడతాయని పేర్కొన్నారు.అనంతరం పదో తరగతి విద్యార్థులతో ప్రత్యేకంగా సమావేశమైన డీఆర్డీవో, వార్షిక పరీక్షలను దృష్టిలో ఉంచుకొని ప్రతి సబ్జెక్టుపై ప్రణాళికాబద్ధంగా చదవాలని సూచించారు. రోజువారీ పునశ్చరణ, సమయపాలన, ఉపాధ్యాయుల మార్గదర్శకాలను పాటించడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించవచ్చని విద్యార్థులకు వివరించారు. లక్ష్యాన్ని నిర్దేశించుకొని ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కూడా ఉన్నత శిఖరాలను అధిరోహించే సామర్థ్యం కలిగి ఉన్నారని ప్రోత్సహించారు.వనమహోత్సవం సందర్భంగా పాఠశాల ఆవరణలో పలు రకాల మొక్కలను నాటారు. ప్రతి విద్యార్థి కనీసం ఒక మొక్కను నాటి దాని సంరక్షణ బాధ్యతను తీసుకోవాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణలో మొక్కల ప్రాధాన్యాన్ని వివరిస్తూ, పచ్చదనం పెంపొందించేందుకు అందరూ భాగస్వాములు కావాలని సూచించారు.ఈ కార్యక్రమాల్లో గ్రామ సర్పంచ్, ఎంపీడీవో, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, ఎంపీవో, ఎంఈవో, పంచాయతీ కార్యదర్శి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# పత్తిపాకలో ఘనంగా స్వామి వివేకానంద వర్ధంతి



**ధర్మారం,జూలై 4(ప్రజా జ్యోతి):**పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం పత్తిపాక గ్రామంలో యువశక్తి యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి స్వామి వివేకానంద వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి, కొవ్వొత్తులు వెలిగించి నివాళు లర్పించారు.అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ స్వామి వివేకానంద బోధనలు యువతకు స్ఫూర్తిదాయకమని,ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజ శ్రేయస్సు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు రేషావేని మహేష్,ఆదర్శ్, జనరల్ సెక్రటరీ రిషి,సిద్ధార్థతో పాటు సభ్యులు,గ్రామ యువకులు పాల్గొన్నారు.

# కోర్టు కేసుల సత్వర పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

## – కలెక్టర్ చిత్రా మిశ్రా



**కరీంనగర్ బ్యూరో,జూలై 4( ప్రజాజ్యోతి )**జిల్లాలోని వివిధ శాఖలకు సంబంధించిన హైకోర్టు, జిల్లా కోర్టుల్లో ఉన్న కేసుల నిర్వహణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, సత్వర పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశించారు.శనివారం కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో గవర్నమెంట్ ప్లీడర్లు, అదనపు గవర్నమెంట్ ప్లీడర్లు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు తాసిల్దార్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ కోర్టు కేసుల పురోగతిని సమీక్షించారు. జిల్లాకు సంబంధించిన హైకోర్టు, జిల్లా కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలు, వాటి ప్రస్తుత స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి శాఖ కోర్టు కేసులను నిరంతరం పర్యవేక్షించాలని, గవర్నమెంట్ ప్లీడర్లతో ఎప్పటికప్పుడు సమన్వయం కొనసాగించాలని సూచించారు. కేసులకు సంబంధించిన కౌంటర్లు, అవసరమైన రికార్డులు, పత్రాలను సకాలంలో అందజేసి, న్యాయపరమైన ప్రక్రియ సజావుగా సాగేందుకు అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆదేశించారు. ప్రతి కేసును ప్రాధాన్యంగా తీసుకుని, పెండింగ్ కేసుల సంఖ్య తగ్గేలా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డి, డీఆర్వో స్వామి, ఆర్డీవోలు షర్మిల, జలకుమారి, గవర్నమెంట్ ప్లీడర్లు, జిల్లా స్థాయి అధికారులు, తహసీల్దారులు, కలెక్టరేట్ అధికారులు పాల్గొన్నారు.

# ఆలూరులో పసుపు విత్తన శుద్ధి, మట్టి పరీక్షలపై క్షేత్రస్థాయి ప్రదర్శన



**రాయికల్, జూలై 04 (ప్రజా జ్యోతి** రాయికల్ మండలంలోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం దత్తత గ్రామమైన ఆలూరులో శనివారం పసుపు విత్తన శుద్ధి, మట్టి పరీక్షలపై రైతులకు క్షేత్రస్థాయి ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా పసుపు విత్తనాలను శుద్ధి చేసే విధానాన్ని పరిశోధన శాస్త్రవేత్తలు రైతులకు ప్రయోగాత్మకంగా చూపించారు. అలాగే మట్టి పరీక్షల కోసం సరైన పద్ధతిలో మట్టి నమూనాలను సేకరించే విధానాన్ని కూడా క్షేత్రస్థాయిలో వివరించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పరిశోధన శాస్త్రవేత్తలు డా. పి. రవి, డా. కే. స్వాతి, వై. స్వాతి, ఎన్. సుమలత, గ్రామ సర్పంచ్ స్వామి, రైతులు రాంరెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు. రైతులు మట్టి పరీక్షలు నిర్వహించి, శాస్త్రీయ పద్ధతులను అనుసరించడం ద్వారా పంట దిగుబడులు, నాణ్యత పెంపొందించుకోవచ్చని శాస్త్రవేత్తలు సూచించారు.

## నిజాయితీపరుడైన మున్సిపల్ డ్రైవర్



**మెట్‌పల్లి, జూలై 4, ప్రజా జ్యోతి:** నిజాయితీకి నిదర్శనంగా నిలిచే ఘటన జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మున్సిపాలిటీలో చోటుచేసుకుంది. చెత్తలో పడిపోయిన బంగారు ముక్కుపుడకను ఎంతో శ్రమించి వెతికి పట్టుకుని యజమానికి అప్పగించిన మున్సిపల్ ఆటో డ్రైవర్‌ను స్థానికులు అభినందించారు.మెట్‌పల్లి మున్సిపల్ పరిధిలోని 4వ వార్డుకు చెందిన అంగిడి జల అనే మహిళకు చెందిన బంగారు ముక్కుపుడక అనుకోకుండా ఇంటి చెత్తతో పాటు మున్సిపల్ చెత్త సేకరణ ఆటోలో పడిపోయింది. విషయం గుర్తించిన మహిళ వెంటనే విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ ఆటో డ్రైవర్ కంపెల్లి రమేష్కు ఫోన్ ద్వారా సమాచారం అందించారు.వెంటనే స్పందించిన డ్రైవర్ రమేష్ డంపింగ్ యార్డుకు తరలించిన చెత్తను ఎంతో ఓర్పుతో క్షుణ్ణంగా వెతికి చివరకు బంగారు ముక్కుపుడకను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అనంతరం బాధిత మహిళ అంగిడి జలను మున్సిపల్ కార్యాలయానికి పిలిపించి, మున్సిపల్ కార్మిక సంఘం అధ్యక్షుడు లంక శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఆమెకు ముక్కుపుడకను అందజేశారు.ఈ సందర్భంగా డ్రైవర్ కంపెల్లి రమేష్ నిజాయితీని పలువురు ప్రశంసిస్తూ అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ చిట్యాల రాజ్‌కుమార్, జవాన్లు ముజీబ్, నరేష్, నిజాం, శేఖర్, మున్సిపల్ కార్మిక సంఘం అధ్యక్షుడు లంక శ్రీకాంత్, శ్రీను, అనిల్, సంజీవ్, రాజగోపాల్, లక్ష్మీరాజం, కుమార్, రాజం, రాము, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి: తపస్ డిమాండ్



**రాయికల్, జూలై 04 (ప్రజా జ్యోతి)** ఉపాధ్యాయులకు ప్రభుత్వం నుంచి రావాల్సిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ అరుణ్ కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు.ఉపాధ్యాయులకు రావాల్సిన ఆరు డీఏ బకాయిలు, పీఆర్‌సీ అమలు, పెండింగ్ ఆర్థిక బకాయిలను ఆలస్యం చేయకుండా మంజూరు చేసి విడుదల చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో తపస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చెరుకు మహేశ్వర శర్మ, జిల్లా నాయకులు కె. రజనీకాంత్, వి. మధు, మండల ప్రధాన కార్యదర్శి పుర్రె రమేష్, నాయకులు కె. రమేష్, శ్రీనివాస్, ఆర్. జయదేవ్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన బండి సంజయ్



**కథలాపూర్, జులై 4(ప్రజాజ్యోతి):** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ శనివారం కథలాపూర్ మండలంలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో శంకుస్థాపన చేశారు. మండలంలోని గంభీర్పూర్ రూ. 4.5 లక్షలు, పోసానిపేట రూ. 5 లక్షలు, దుంపేట రూ.10 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణపనులకు జిల్లా అదనపు కలెక్టర్ రాజాగౌడ్, రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చెన్నమనేని వికాస్ కలిసి శంకుస్థాపన చేశారు. అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. బొమ్మెన గ్రామంలో బీజేపీ నాయకుడు పిడుగు ఆనంద్ రెడ్డి, దుంపేట సర్పంచ్ మల్యాల రమేష్, సిరికొండలో ముంజ కైలప్, మల్యాల శ్రీనివాస్, అల్గోట్ ప్రమోద్‌లను పరామర్శించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రాచమడుగు వెంకటేశ్వరావు, మండల అధ్యక్షుడు మల్యాల మారుతి, మాజీ జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, నాయకులు ప్రతాప్, మహేష్, శివ, అనిల్, శ్రీకర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జగన్నాథ్‌పూర్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం..

### – అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు: ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్





**రాయికల్, జూలై 04 (ప్రజా జ్యోతి)**రాయికల్ మండలంలోని జగన్నాథ్‌పూర్, కురుమపల్లి, అల్లీపూర్, అయోధ్య, కైరీగూడెం గ్రామాల్లో శనివారం జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ పర్యటించి అభివృద్ధి కార్యక్రమాలకు భూమిపూజ చేయడంతో పాటు ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేసి చీర కానుకలను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగన్నాథ్‌పూర్ నియోజకవర్గంలోని మారుమూల, వెనుకబడిన ప్రాంతమని, ఎమ్మెల్యే కాకముందు నుంచే ఈ ప్రాంతంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించానన్నారు. గత ప్రభుత్వ హయాంలో పెండింగ్‌లో ఉన్న బకాయిలను ప్రస్తుత ప్రభుత్వం చెల్లిస్తోందని గుర్తు చేశారు.బోర్నపల్లి--జగన్నాథ్‌పూర్ బ్రిడ్జి ఇక్కడి ప్రజల చిరకాల కోరిక అని, జగన్నాథ్‌పూర్‌ను కేంద్ర ప్రభుత్వం వెనుకబడిన ప్రాంతంగా గుర్తించి పీఎం జన్మన్ పథకంలో చేర్చిందన్నారు. గతంలో కేంద్ర మంత్రి జువెల్ ఓరం రాయికల్ పర్యటన సందర్భంగా బ్రిడ్జి మంజూరుకు హామీ ఇచ్చారని, ఈ బ్రిడ్జి నిధుల కోసం ఎంపీతో కలిసి ఢిల్లీ వెళ్లి కేంద్ర మంత్రులను కలిసి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.అయితే ఎంపీ అరవింద్ గెలిచి ఏడు సంవత్సరాలు గడిచినా జగన్నాథ్‌పూర్ బ్రిడ్జి విషయంలో స్పందించడం లేదని, ఒక్కసారైనా గ్రామాన్ని సందర్శించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారా అని ప్రశ్నించారు. పీఎం జన్మన్ పథకంలో ఉన్న గ్రామానికి రావాల్సిన నిధులను సాధించేందుకు తాను నిరంతరం కృషి చేస్తానని, విమర్శలు వచ్చినా అభివృద్ధే తన లక్ష్యమని స్పష్టం చేశారు.ప్రజలే తన కుటుంబమని పేర్కొన్న ఎమ్మెల్యే, తాము చేసే అభివృద్ధి పనులను సోషల్ మీడియాలో పెడితే ప్రతిపక్షాలు విమర్శలు చేయడానికే పరిమితమవుతున్నాయని అన్నారు. ఇప్పటివరకు దాదాపు 30 సార్లు జగన్నాథ్‌పూర్‌కు వివిధ కార్యక్రమాల కోసం వచ్చినట్లు తెలిపారు. రూ.1.75 కోట్లతో అభివృద్ధి పనులకు భూమిపూజ నిర్వహించామని, రాబోయే రోజుల్లో మరిన్ని నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని చెప్పారు.గ్రామ గ్రామాన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు పండుగ వాతావరణంలో జరుగుతున్నాయని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.అంతకుముందు కురుమపల్లి గ్రామంలో తెలంగాణ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమాల్లో ఆత్మ చైర్మన్ కాటిపెల్లి గంగారెడ్డి, పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, ఎంపీడీవో చిరంజీవి, కోల శ్రీనివాస్, మాజీ ఏఎంసీ చైర్మన్ గన్నె రాజరెడ్డి, సురేందర్ నాయక్, సర్పంచులు గౌతమి వెంకటేష్, మల్లేష్, గంగాధర్, కుర్ర మల్లవ్వ, ఉప సర్పంచ్ నరేష్, మాజీ ఎంపీపీ సంధ్యారాణి, మాజీ సర్పంచులు, గ్రామ, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మ్యూల్ ఖాతాల మోసాలకు అప్రమత్తంగా ఉండాలి



**జగిత్యాల, జూలై 4,(ప్రజా జ్యోతి).** సైబర్ నేరస్తులు అక్రమంగా సంపాదించిన డబ్బును ఇతరుల బ్యాంకు ఖాతాల ద్వారా లావాదేవీలు జరిపే విధానాన్ని "మ్యూల్ ఖాతా"గా పిలుస్తారని, ప్రజలు ఇలాంటి మోసాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షుడు, న్యాయవాది హరి అశోక్ కుమార్ సూచించారు.సైబర్ నేరాల్లో తరచూ కొందరు అరెస్టవుతుండటానికి కారణం, నేరగాళ్లు దోచుకున్న డబ్బులో కొంత వారి ఖాతాల్లో జమ కావడమేనని తెలిపారు. చాలాసార్లు ఖాతాదారులు తెలిసీ తెలియక ఈ ప్రక్రియలో భాగస్వాములు అవుతుంటారని చెప్పారు.తమ బ్యాంకు ఖాతా ద్వారా డబ్బులు స్వీకరించేందుకు లేదా ఇతరులకు పంపేందుకు అనుమతిస్తే అది చట్టవిరుద్ధ చర్య అవుతుందని హెచ్చరించారు. దీని వల్ల చట్టపరమైన ఇబ్బందులు ఎదురవడంతో పాటు జైలు శిక్షకు గురయ్యే అవకాశం ఉందన్నారు.ఉద్యోగం ఇస్తామని, కమిషన్ ఇస్తామని ప్రలోభపెట్టి మోసగాళ్లు ఇతరుల బ్యాంకు ఖాతాలను వినియోగిస్తున్నారని పేర్కొన్నారు. సైబర్ మోసాలు, ఇతర అక్రమాల ద్వారా వచ్చిన డబ్బును మ్యూల్ ఖాతాల్లో జమ చేసి వెంటనే ఇతర ఖాతాలకు మళ్లిస్తున్నారని తెలిపారు.అత్యంత సులభంగా డబ్బు వస్తుందని ఆశించి రిస్క్ తీసుకోవద్దని, తమ బ్యాంకు ఖాతా వివరాలు లేదా లావాదేవీలకు సంబంధించి ఇతరులకు అనుమతి ఇవ్వకూడదని ప్రజలకు సూచించారు. మ్యూల్ ఖాతాల మోసాలపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు హరి అశోక్ కుమార్ తెలిపారు.

## ప్రజాస్వామ్య స్ఫూర్తితో జడ్‌పీహెచ్‌ఎస్ భూపతిపూర్‌లో స్టూడెంట్ కౌన్సిల్ ఎన్నికలు



**రాయికల్, జూలై 04 (ప్రజా జ్యోతి)** రాయికల్ మండలం భూపతిపూర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించిన స్కూల్ స్టూడెంట్ కౌన్సిల్, హెడ్ బాయ్, హెడ్ గర్ల్ ఎన్నికలను ప్రజాస్వామ్య పద్ధతిలో ఘనంగా నిర్వహించారు. ఈ ఎన్నికల్లో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు ఓటు హక్కు కల్పించి, రహస్య బ్యాలెట్ ద్వారా పోలింగ్ నిర్వహించారు.హెడ్ బాయ్ పదవి కోసం కొమ్ము శివవిష్ణకు క్యాండిల్ గుర్తు, మామిడిపల్లి మణికంఠకు కప్ గుర్తు, కడ నవదీప్‌కు ఫ్లవర్ గుర్తులను కేటాయించి పోటీ నిర్వహించారు. అలాగే హెడ్ గర్ల్ పదవి కోసం బొడ్డు మధుమితకు పెన్ గుర్తు, నూకల సహజకు కుండ గుర్తు, బోగ వైష్ణవికి కత్తెర గుర్తులను కేటాయించారు.ఓట్ల లెక్కింపు అనంతరం హెడ్ బాయ్‌గా కడ నవదీప్ 126 ఓట్లతో విజయం సాధించగా, హెడ్ గర్ల్‌గా నూకల సహజ 101 ఓట్లతో గెలుపొందారు.విజేతలను ప్రధానోపాధ్యాయురాలు యూ.వి. రమణి, ఉపాధ్యాయులు బొల్లె చిన్నయ్య, పులిశెట్టి సంజయ్ కుమార్, తాటిపెల్లి వేణుగోపాల్, కూరగాయల సురేష్, కోల రాజగోపాల్, కమారుద్దీన్, అగుళ్ల సత్యనారాయణ, గాలి పుష్పలత, చింత శైలజ, బైరవేని వంశీధర్ రావు, సాయబులు అభినందించి, బాధ్యతలను సమర్థంగా నిర్వహించాలని ఆకాంక్షించారు.



